గిరిజన పాస్టర్ల సమస్యలు పరిష్కరిస్తా

● వై.పాలెం ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న పాస్టర్ల సమస్యలను పరిష్కరిస్తానని, ఆయా ప్రాంతాల్లోని గిరిజన గూడేలను అభివృద్ధి పరుస్తానని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో గిరిజన పాస్టర్లు ఆయనతో కలిసి తమ సమస్యలు వివరించారు. స్పందించిన ఆయన సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆయనతో పాటు తనను దీవించాలని కోరారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ క్రిస్టియన్‌మైనార్టీ జిల్లా అధ్యక్షుడు చేదూరి కన్న ఉన్నారు.


తాటిపర్తికి వినతిపత్రం అందజేస్తున్న గిరిజన పాస్టర్లు

ప్రకృతి వ్యవసాయంపై మహిళలకు అవగాహన

తాళ్లూరు (ముండ్లమూరు): ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై మహిళలు అవగాహన పెంచుకోవాలని ఎంపీడీఓ కె.యుగకీర్తి అన్నారు. స్థానిక వైఎస్సార్ కేపీ కార్యాలయంలో మంగళవారం మహిళా సమాఖ్య భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయంపై గ్రామ సంఘ ప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ రైతు సాధికార సంస్థ, మండల మహిళా సమాఖ్యల మధ్య ప్రకృతి వ్యవసాయం సాగుపై ఒప్పందం కుదిర్చినట్లు చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో రైతులను చైతన్య పరిచి ప్రకృతి వ్యవసాయం సాగు పెంచేందుకు మహిళల తమ వంతు సహకారం అందించాలన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతులతో సాగును సులభతరం చేస్తారని చెప్పారు. సమావేశంలో ఏఓ ప్రసాదరావు, ఏపీఎం దేవరాజ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు విజయలక్ష్మి, గ్రామ సంఘ ప్రతినిధులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ యుగకీర్తి

జగనన్న గోరుముద్ద నాణ్యంగా ఉండాలి

పుల్లలచెరువు: విద్యార్థులకు అందజేస్తున్న జగనన్న గోరుముద్ద నాణ్యంగా ఉండాలని ఎంఈఓ ఇందిరా ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని నరజాముల తండా ప్రభుత్వ పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. ఇటీవల జరిగిన ఎఫ్ఏ–4 పరీక్ష పేపర్లు, నోట్ బుక్‌లు, మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు సిలబస్ సకాలంలో పూర్తి చేయాలన్నారు. పరీక్ష పేపర్లు తప్పని సరిగా దిద్దాలన్నారు. జగనన్న గోరుముద్ద రుచిగా, శుచిగా ఉండాలన్నారు.





సిద్ధం సభను జయప్రదం చేయాలి

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 10వ తేదీన మేదరమెట్లలో నిర్వహించబోయే సిద్ధం సభను జయప్రదం చేద్దామని గిద్దలూరు సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. పట్టణంలోని ఒంగోలు రోడ్డులో తన అతిథి గృహంలో నగర పంచాయతీ పరిధిలోని నాయకులతో కలిసి మంగళవారం సిద్ధం సభ విజయవంతంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో ప్రతి కార్యకర్తను సభకు తరలించాల్సిన బాధ్యత నాయకులు చేపట్టాలన్నారు. పెద్ద ఎత్తున సభకు తరలి వచ్చేలా సమాయత్తం చేయాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను పెద్ద ఎత్తున తరలించి సభను విజయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడి భుజస్కందాలపై ఉందన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రయత్నిద్దామన్నారు. నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు ఈశ్వర్‌నాయుడు, ముద్దర్ల శ్రీను, వైఎస్సార్ సీపీ ఆర్యవైశ్య సంఘ నాయకులు పర్చూరి నాగేశ్వరరావు, గర్రె వెంకట సుబ్బారావు, దమ్మాల జనార్దన్, నంద్యాల బాలుయాదవ్, కౌన్సిలర్లు దొంత లక్ష్మీదేవి, గడ్డం భాస్కర్‌రెడ్డి, మానం బాలిరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు మస్తాన్‌వలి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

నర్సరావుపేట వెళ్లి పింఛను అందజేత

మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని 12వ బ్లాక్ సచివాలయంలో వలంటీర్‌గా పని చేస్తున్న షేక్ యాసిన్ తన పరిధిలో నివాసం ఉండే షేక్ ఖాశీంబీ అనే వృద్ధురాలు నర్సరావుపేటలో ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతుండగా అక్కడికి వెళ్లి పింఛను అందించారు. మార్కాపురం నుంచి 120 కిలోమీటర్లు సొంత ఖర్చులతో వెళ్లి పింఛను అందించిన వలంటీర్‌ను కుటుంబ సభ్యులు అభినందించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.


పింఛను అందిస్తున్న వలంటీర్ యాసిన్

రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ల పంపిణీ

కంభం: గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా ఇంటి పట్టాలను లబ్ధిదారుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చి వారికి సంపూర్ణ హక్కులు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. సచివాలయాల వారీగా ఇటీవల లబ్ధిదారులకు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ పూర్తవగా మంగళవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం ద్వారా లబ్ధిదారులకు పూర్తి హక్కు కలుగుతుందని, భవిష్యత్తులో వారి అవసరాలరీత్యా బ్యాంక్ లోను తీసుకోవాలన్నా, విక్రయించుకోవాలన్నా వీలుకలుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీలు కొత్త ఊర్లను తలపిస్తున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, వెంకట్రావు, జెడ్పీటీసీలు చెన్ను విజయ, బండ్లమూడి రాజయ్య, తహసీల్దార్‌లు రామయ్య, అత్తార్ నాయబ్ హుస్సేన్ పాల్గొన్నారు.


రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

పార్టీ విజయానికి కృషి చేయండి

● ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న తన గెలుపునకు సహకారం అందించాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు విజ్ఞప్తి చేశారు. కౌన్సిలర్ నగేష్ ఆధ్వర్యంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అన్నా రాంబాబును కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా అన్నా మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త రాబోయే రెండు నెలలు సైనికుల్లా పనిచేసి వైఎస్సార్ సీపీ విజయానికి కృషిచేయాలన్నారు. మళ్లీ జగనన్ను సీఎంగా ఎన్నుకుంటే సంక్షేమ పథకాలు కొనసాగి అందరూ సంతోషంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, పార్టీ నాయకులు డి.వెంకటేశ్వర్లు, రహ్మతుల్లా పాల్గొన్నారు.


ఎమ్మెల్యే అన్నాను సన్మానిస్తున్న కౌన్సిలర్ నగేష్

మహిళాభ్యున్నతికి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

కంభం: అర్హత కలిగిన ప్రతి మహిళకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యున్నతికి కృషి చేస్తోందని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. స్థానిక యూబీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం కంభం, అర్ధవీడు, బేస్తవారిపేట మండలాల వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత లంచాలు, మధ్యవర్తులు లేని పాలన సాగుతోందని, పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి సంక్షేమ పథకం వందకు వందశాతం అమలు పరుస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. లబ్ధిదారులు నేడు ఏ సంక్షేమ పథకం కోసం ఏ నాయకుడి చుట్టూ, ఏ కార్యాలయం చుట్టూ తిరిగాల్సిన పని లేదని, సచివాలయం, వలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హతే కొలమానంగా తీసుకొని సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే వస్తున్నాయన్నారు. కంభం, అర్ధవీడు, బేస్తవారిపేట మండలాలకు సంబంధించి రూ.62 కోట్లు వైఎస్సార్ ఆసరా కింద మహిళల అకౌంట్లలో జమ చేసినట్లు తెలిపారు. కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, కంభం, అర్ధవీడు ఎంపీపీలు చేగిరెడ్డి తులశమ్మ, ఎం.వెంకట్రావు, అర్ధవీడు, బేస్తవారిపేట జెడ్పీటీసీలు చెన్ను విజయ, బండ్లమూడి రాజయ్య, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్‌లు యేలం వెంకటేశ్వర్లు, నెమలిదిన్నె చెన్నారెడ్డి, సర్పంచ్‌లు పల్నాటి బోడయ్య, బత్తుల తిరుపాలమ్మ (రజని), మహబూబ్ పీరా, రసూల్, వసంతమ్మ, మండల కన్వీనర్లు గొంగటి చెన్నారెడ్డి, చేగిరెడ్డి పోతిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్‌లు డిష్ మున్నా, కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీలు హసీనా, రామ్మూర్తి, ఎంపీటీసీలు ఆనంద్, నాగరాజు, రఫీ, శ్రీదేవి, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీం, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, అర్ధవీడు మాజీ ఎంపీపీ నన్నెబోయిన రవికుమార్ యాదవ్, నాయకులు చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, సబ్బసాని సాంబశివారెడ్డి, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.


వైఎస్సార్ ఆసరా చెక్కును విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కేపీ

పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు

● అన్నా కృష్ణచైతన్య

పొదిలి రూరల్: పార్టీలో కష్టపడి పని చేసే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని వైఎస్సార్ సీపీ మార్కాపురం సమన్వయకర్త, ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తనయుడు కృష్ణ చైతన్య పేర్కొన్నారు. పొదిలి నగర పంచాయతీ అధికార ప్రతినిధి కొగర వెంకటరావు పార్టీ మారుతున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆయనతో కలిసి మంగళవారం పొదిలి–ఒంగోలు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో పర్యటించి నాయకులు, కార్యకర్తలు అందరినీ కలుస్తామని చెప్పారు. అన్నా రాంబాబు విజయం కోసం వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులంతా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కోగర వెంకటరావు మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు అవాస్తవమన్నారు. తాను వైఎస్సార్ అభిమానినని, పార్టీ మారే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జగనన్న ఆదేశాల మేరకు పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, నూర్జహాన్‌బేగం, ఫిరోజ్, నాయాబ్ రసూల్, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న అన్నా కృష్ణచైతన్య, పక్కన కొగర వెంకటరావు

మృతుల కుటుంబాలకు అన్నా ఆర్థిక సాయం

తర్లుపాడు: మండలంలోని చెన్నారెడ్డిపల్లికి చెందిన పరిశపోగు నవమ్మ, మంగళకుంటకు చెందిన రాచకొండ గాలెయ్య అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబు బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు కె.సత్యనారాయణరెడ్డి, శివన్నారాయణ రెడ్డి, సర్పంచ్ గుమ్మా రాజేంద్ర ప్రసాద్ తదితరులు మృతుల కుటుంబాలను పరామర్శించి ఎమ్మెల్యే అన్నా అందించిన రూ.20 వేలు పంపిణీ చేశారు.


మంగళకుంటలో గాలెయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు

టెన్త్ విద్యార్థులు చదువులపై దృష్టి సారించాలి

యర్రగొండపాలెం: టెన్త్ విద్యార్థులు చదువులపై దృష్టి సారించాలని ఎంఈవోలు పి.ఆంజనేయులు, మల్లూ నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొలుకుల జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో జరిగిన వార్షికోత్సవాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న తక్కువ వ్యవధిలో పాఠ్యాంశాలపై శ్రద్ధ వహిస్తే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిష్టించవచ్చన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆయా కార్యక్రమాల్లో పుల్లలచెరువు, పెద్దదోర్నాల ఎంఈవోలు శామ్యూల్ జాన్, బి.మస్తాన్‌నాయక్, ఎస్టీవో ముత్యం, హెచ్‌ఎంలు మంత్రూనాయక్, పిచ్చారావు, హేమ్లా నాయక్, సుధారాణి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఈవో ఆంజనేయులు

రామ్మోహన్ ఆశయాలు కొనసాగిస్తాం

మార్కాపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్(ఆర్టీసీ)లోని ఎన్ఎంయూ వ్యవస్థాపకుడు రామ్మోహన్ ఆశయాలు కొనసాగిస్తామని డిపో అధ్యక్షుడు కాశయ్య పేర్కొన్నారు. రామ్మోహన్‌రావు వర్ధంతి సందర్భంగా ఆర్టీసీ డిపోలోని ఎన్ఎంయూ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంస్థ అభివృద్ధి కోసం కార్మికుల సంక్షేమం కోసం చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఖాన్, వలి, శ్రీను, నారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఆర్టీసీ సిబ్బంది

సమయపాలన పాటించకుంటే చర్యలు

కురిచేడు: సచివాలయ సిబ్బంది కార్యాలయానికి రావడంలో సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని ఎంపీడీఓ సీతారామయ్య హెచ్చరించారు. స్థానిక 1, 2 సచివాలయాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. సిబ్బంది సకాలంలో కార్యాలయానికి రావడం లేదని గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీల్డ్‌కు వెళ్లే సిబ్బంది సచివాలయంలో డిజిటల్ అటెండెన్స్ వేసి మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో రాసి వెళ్లాలని సూచించారు. ఎన్‌పీఎస్ రిజిస్ట్రేషన్, ఈకేవైసీ, అభివృద్ధి కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు. ఆయన వెంట ఈఓఆర్డీ ఆర్‌పీఎస్ ప్రసాదరావు, కార్యదర్శులు చాంద్‌బీ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ

బాల్య వివాహాలతో అనర్థాలు

తర్లుపాడు: మండలంలోని కలుజువ్వలపాడు కేజీబీవీలో విద్యార్థులకు బాల్యవివాహాలపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌తోపాటు కళాశాల ప్రిన్సిపాల్ మారుతీదేవి మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. బాల్యవివాహాలు చేసినా, ప్రోత్సహించినా చట్టరీత్యా నేరమన్నారు. చిన్న వయసులో వివాహం చేయడం వల్ల బాలికలు శారీరకంగా, మానసికంగా ఇబ్బంది పడతారని చెప్పారు. బాలికలకు 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్, పక్కన ప్రిన్సిపాల్

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి


గిద్దలూరు రూరల్: ఎన్నికలను సజావుగా నిర్వహించాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి డి.నాగజ్యోతి సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం సెక్టార్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి అధికారి ఎన్నికల సమయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ సమయంలో ఓటర్లకు అవగాహన కల్పిస్తూ విధులు నిర్వహిస్తుండాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఈవీఎం యంత్రాలపై పూర్తి అవగాహన కల్పించారు. తహసీల్దార్ సిద్ధార్థ్, ఎలక్షన్ డీటీ భారతీబాయ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న నాగజ్యోతి

కమిషనర్‌ను కలిసిన కౌన్సిలర్లు

మార్కాపురంటౌన్: మార్కాపురం మున్సిపల్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఇ. కిరణ్‌ను మంగళవారం కౌన్సిలర్లు కలిసి అభినందనలు తెలిపారు. పురపాలక సంఘ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రజలకు ఇబ్బంది కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని కౌన్సిలర్లు కోరారు. కమీషనర్‌ను కలిసిన వారిలో కౌన్సిలర్లు బుశ్శెట్టి నాగేశ్వరరావు, సిరాజ్, షెక్షావలి, కరీముల్లా, కరీంబాషా, ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.


కమిషనర్‌ను అభినందిస్తున్న కౌన్సిలర్లు




జననేత జగనన్నకు స్వాగతం - సుస్వాగతం
27 సంవత్సరాలుగా పశ్చిమ ప్రకాశం ప్రజల నిరీక్షణ ఫలించిన రోజు ఇది...
తండ్రి రాజశేఖరుని సంకల్పాన్ని నెరవేర్చిన తనయుడుగా జగనన్న
చరిత్రలో నిలిచిపోయే రోజు ఇది...
తండ్రి రాజన్న ఆశయసాధనలో సఫలమై.. ప్రజల కష్టాలు, కన్నీటి విలువ
తెలిసిన జనహృదయ నేత. ప్రజల కోసం ఎంతటి అసాధ్యమైన పనినైనా
సుసాధ్యం చేసి అపర భగీరథునిగా నిలిచి ఇచ్చిన మాటకోసం ఎంతటి
దూరమైనా వెళ్లి, చెప్పాడంటే చేస్తాడంతే అని ప్రజల గుండెల్లో పదిలమైన
నమ్మకాన్ని కూడగట్టుకున్న నాయకుడు... ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న
పశ్చిమ ప్రకాశం ప్రజల కలలు సాకారం చేస్తూ పూల సుబ్బయ్య వెలిగొండ
ప్రాజెక్టును నేడు జాతికి అంకితం చేసేందుకు విచ్చేస్తున్న మా ప్రియతమ నేత,
ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్ తరాలకు నమ్మకంగా నిలిచిన నాయకుడు,
ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి
స్వాగతం.. సుస్వాగతం...
జయహో జగనన్న... విజయీభవ...
డా॥ ఆదిమూలపు సురేష్
రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు
కొండపి నియోజకవర్గ సమన్వయకర్త

ఓటు హక్కు వినియోగించుకోండి



ర్యాలీకి హాజరైన డీఆర్‌డీఏ, ఐకేపీ సభ్యులు

మార్కాపురం రూరల్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని డీఆర్‌డీఏ, ఐకేపీఆధ్వర్యంలో మంగళవారం ఏపీఎం రమేష్‌బాబు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ.. ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతని అన్నారు. సీసీలు మనోకుమారి, స్వామి, అకౌంటెంట్ నాగమణి, మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

జగనన్నకు రుణపడి ఉంటాం



పట్టాలు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ శివప్రసాదరెడ్డి

దొనకొండ: గత ప్రభుత్వాలు పేద మహిళలను మరిచి కాలయాపన చేశాయని, నేడు జగనన్న ప్రభుత్వంలో పేదల సొంతింటి కలను సాకారం చేశారని, జగనన్నకు రుణపడి ఉంటామని పలువురు లబ్ధిదారులు తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ సుజాత అధ్యక్షతన మంగళవారం గ్రామాల్లోని పేదలకు ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసనసభ్యుడు, ఇన్‌చార్జి శివప్రసాదరెడ్డి పాల్గొని లబ్ధిదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని సొంతింటి కల నెరవేరిన వారు జగనన్నను మరిచిపోవద్దని వివరించారు. మండలంలో 1175 జగనన్న ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు కాగా అందులో 504 మందికి అధికారులు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శివన్న మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు నవరత్నాల్లో భాగంగా వందకు వంద శాతం హామీలు నెరవేర్చారన్నారు. 2019 నుంచి నేటి వరకు పేదలకు సొంతింటి కల నెరవేర్చటానికి రెవెన్యూ అధికారులు భూసేకరణ చేసి జగనన్న ఇళ్ల పట్టాలు అందజేశారన్నారు. మీకు రిజిస్ట్రేషన్‌తో పాటు పూర్తి అధికారాలు, సర్వ హక్కులు ప్రభుత్వం కల్పించిందన్నారు. మండలంలో రూ.120 కోట్లు లబ్ధి పొందారన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వెంకాయమ్మ మాట్లాడుతూ గ్రామాలకు జిల్లా పరిషత్ నిధుల నుంచి సైడు కాలవలు, సీసీ రోడ్లు ఏర్పాటు చేసి గ్రామాలు అభివృద్ధి చేశామన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో మహిళలను విస్మరించారని, నేడు జగనన్న పేదలను లక్షాధికారులను చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని, మళ్లీ మనమందరం ముఖ్యమంత్రిగా జగనన్నను చేసుకోవాలని, అలాగే శివన్నను అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని వెంకాయమ్మ కోరారు. అనంతరం మహిళలకు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేశారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి, స్థానిక సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్న దేవానంద్, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, షేక్ గఫార్, గుంటు అజయ్, బండారు రాజు, కాలూరి రమణయ్య, ఎంఎల్‌ఓ కాలూరి మార్టిన్, భీమినేని వెంకటేశ్వర్లు, యామిని బాలిరెడ్డి, తమ్మనేని సుబ్బారెడ్డి, నాగరాజు, తాళ్లూరి లక్ష్మీనగేష్, చెన్నుబోయిన గురుమూర్తి, వెన్నపూస చెంచిరెడ్డి, గోనె జాకోబు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేయాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

దర్శి: సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు మేలు చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశం హాలులో సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన వెంకాయమ్మను ఘనంగా సత్కరించారు. అధికారులు తమ శాఖల్లో జరిగిన సంక్షేమం, అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ ఎస్సీ కాలనీ, కొత్తపల్లి గ్రామాల్లో విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతున్నాయని, మరికొన్ని చోట్ల భవనాలు తాకుతూ వెళ్తున్నాయని, వాటని వెంటనే మార్చి కొత్త లైన్‌లు వేయాలని కోరారు. రానున్న వేసవిలో తాగునీటి సమస్య లేకుండా వెంటనే ప్రత్యేక మోటార్లు పెట్టి ఎన్‌ఏపీ చెరువును నింపాలని కోరారు. గత శివప్రసాద్‌రెడ్డి హయాంలో ఏర్పాటు చేసిన రాఫిడ్‌శాండ్ ఫిల్టర్ మాత్రమే ఉపయోగంలో ఉందని, గతంలో ఉన్న ఏడు ఫిల్టర్ బెడ్‌లు పూర్తిగా దెబ్బతిన్నాయని ప్రజాప్రతినిధులు వెంకాయమ్మ దృష్టికి తీసుకెళ్లారు. అద్దంకి రోడ్డులో రామాలయం వద్ద రోడ్డు గుంతలు పడి ఇబ్బందికరంగా ఉందని, వెంటనే ఆ పనులు పూర్తి చేయాలని వెంకాయమ్మ ఆదేశించారు. వచ్చే సర్వసభ్య సమావేశం నాటికి సభలో పనులన్నీ పూర్తి స్థాయిలో చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీఓ హనుమంతరావు, ఎంపీపీ సుధారాణి, పీఆర్ డీఈ విఠల్ రాథోడ్, ఎంఈఓ కాకర్ల రఘురామయ్య, ఏఓ బాలకృష్ణ నాయక్, సీడీపీఓ భారతి, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కేసరి రామ్ భూపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు రాము, సుబ్బారెడ్డి, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు రత్నం పాల్గొన్నారు.

సత్యం కుటుంబాన్ని పరామర్శించిన బూచేపల్లి

దొనకొండ: దొనకొండకు చెందిన సాతరాశి సత్యం అనారోగ్యంతో నాలుగు రోజుల క్రితం మృతి చెందారు. ఈ సందర్భంగా దర్శి మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాదరెడ్డి మంగళవారం సత్యం ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. సత్యం చిత్రపటానికి పూలమాల వేసి శివన్న నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న కంపెనీ ప్రతినిధులు

పుల్లలచెరువు: గ్రామీణ ప్రాంతాల్లో సేవలు చేయడం అభినందనీయమని మాజీ ఎంపీపీ ఎం.సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని ఉమ్మడివరంలో వీర్ బ్యాక్ ఎనిమల్ హెల్త్ ఇండియా లిమిటెడ్ సౌజన్యంతో రూ.5 లక్షలతో ఆర్‌ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. మంగళవారం గ్రామం నడిబొడ్డున ఏర్పాటు చేసిన ప్లాంట్‌ను సుబ్బారెడ్డితో కలిసి కంపెనీ వైస్ ప్రెసిడెంట్ దిలీప్‌పూనే, ఆర్‌ఎం సిరాజుద్దీన్‌లు ప్రారంభించారు. కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు చేస్తున్నామని, అందులో భాగంగా మధు మెడికల్ ఏజెన్సీస్ యజమాని నరసరావుపేట నాగమోహన్‌రెడ్డి సహకారంతో ఆర్‌ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ కంపెనీ ప్రతినిధుల సహకారంతో 5 వేల మందికి మంచినీరు సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. కంపెనీ ప్రతినిధులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ పిచ్చమ్మ, వీరారెడ్డి, వీరనారాయణరెడ్డి, నాసరయ్య, వెంకట్రామిరెడ్డి, సోము రవికాంత్‌రెడ్డి, గోపిరెడ్డి, బ్రహ్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, బక్కిరెడ్డి, వెంకిరెడ్డి పాల్గొన్నారు.